క్లుప్తంగా

పార్టీ అభివృద్ధికి సైనికులుగా పనిచేయాలి



డిచ్‌పల్లి (జక్రాన్‌పల్లి): బీఎస్పీ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పని చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ పిలుపునిచ్చారు. జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో సోమవారం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ నాయకులు బూత్ కమిటీలు వేయాలన్నారు. కన్వీనర్ గైని గంగాధర్, పుప్పాల లింబాద్రి, పాండు, శంకర్, అరుణ జ్యోతి, రాజ్‌కుమార్, బొల్లారం రాజన్న, సుధాకర్, భీమన్న, శ్రీధర్, మల్లేష్ యాదవ్, విక్రమ్‌రాజ్ పాల్గొన్నారు.

‘సైకిల్ యాత్రికులకు’ ఘన స్వాగతం



సుభాష్‌నగర్: నగరం నుంచి నరేష్ గౌడ్, రఘునాథ్ సిద్దు అనే బజరంగ్‌దళ్ కార్యకర్తలు ఇటీవల సైకిల్‌పై అయోధ్య వెళ్లి, బాల రాముడిని దర్శించుకుని సోమవారం జిల్లాకు చేరుకున్నారు. ఈసందర్భంగా వారికి నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ ఘన స్వాగతం పలికారు. వీహెచ్‌పీ, బజరంగ్ దళ్, బీజేపీ నాయకులు సురేష్, నరేష్‌గౌడ్, శ్రీధర్, కృష్ణ పాటిల్, శ్రీకాంత్ గౌడ్, చిరంజీవి, హరీష్, అక్షయ్, సాయి కుమార్, శ్రీను, హరీష్, సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) డైరక్టర్లు ఏలేటీ సతీష్‌రెడ్డి, పడిగెల గంగారెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్‌పై కొందరు డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 7న అవిశ్వాస బలపరీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈసమయంలో ఇద్దరు డైరక్టర్లు కాంగ్రెస్‌లో చేరడం చర్చనీయాంశంగా మారింది. నాయకులు కంచెట్టి గంగాధర్, పాలసాని శ్రీనివాస్, డైరెక్టర్ రాంచందర్‌గౌడ్, మధుసూదన్, గంగారెడ్డి పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుగౌడ్‌ను కలిశారు. నాయకులు మహ్మద్ మిస్బావుద్దీన్, షేక్‌అవేస్, బెల్లాల్ ఆశోక్ ఉన్నారు.

లెనిన్ శత వర్ధంతి సభ



ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం సోషలిస్టు నాయకుడు లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు విరుగుడు సోషలిస్టు వ్యవస్థ అని నిరూపించిన వ్యక్తి లెనిన్ అని పేర్కొన్నారు. నాయకులు రమేష్‌బాబు, పెద్ది వెంకటరాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్‌గౌడ్, ఆనంద్, సిర్ప లింగం, గంగాధర్, నన్నేసాబ్, సుజాత, కొండ గంగాధర్, పెద్ది సూరి, అనిల్, కటారి రాములు, కృష్ణ, హైమద్ పాల్గొన్నారు.

నేడు ధర్పల్లికి ఎమ్మెల్యే రాక

ధర్పల్లి: మండల కేంద్రంతోపాటు దమన్నపేట్, గుడితండాలో మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో ట్రైసైకిల్, స్కూటీల వితరణ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే



దివ్యాంగుడికి స్కూటీని పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నగరంలోని దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మహిళా–శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ట్రైసైకిల్, స్కూటీని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయన్నారు. ఎప్పుడు ఏం అవసరం వచ్చినా తన కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. దివ్యాంగులమనే భావనలో నుంచి బయటికొచ్చి స్వయం ఉపాధి, ఉద్యోగాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సౌందర్య, సూపర్ వైజర్ వినోద, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ పాల్గొన్నారు.

‘యువజన వారోత్సవాలు’ అభినందనీయం

నిజామాబాద్‌అర్బన్: ఏబీవీపీ ఇందూర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా యువజన వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ అన్నారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో సోమవారం యువజన వారోత్సవాల్లో భాగంగా క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. ప్రతి విద్యార్థి గెలుపోటములు సమానంగా స్వీకరిస్తూ, నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపి, బహుమతులు అందజేశారు. సంఘ ప్రతినిధులు నరేష్, రాజుసాగర్, మనోజ్ కుమార్, సునీల్, సాయి, జగదీష్, సనిత్, శ్రీకాంత్, మేఘన పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



చెక్కు అందజేస్తున్న ఎంపీ ధర్మపురి అర్వింద్

సుభాష్‌నగర్: నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్‌స్థాయి కార్యకర్తలకు అండగా ఉంటానని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. నగరంలో సోమవారం నియోజకవర్గంలోని 21 మందికి కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.8లక్షల చెక్కులను అందజేశారు. నలుగురు కార్యకర్తలు మృతిచెందడంతో వారి కుటుంబాలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేశానని, ఇప్పటివరకు 122 మందికి సుమారు రూ.90లక్షల పైచిలుకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యకర్తలకు ఏమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, నాయకులు ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌ను ఇన్‌చార్జీగా నియమించాలి



రిలే దీక్షలో కుర్చున్న కౌన్సిలర్లు, నాయకులు

ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్నుకు ఇన్‌చార్జి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించాలని మైనారిటీ కౌన్సిలర్‌లు, ముస్లిం ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ముస్లిం మైనారిటీ కౌన్సిలర్‌లు, ముస్లిం ఐక్యవేదిక సభ్యులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష సోమవారం రెండో రోజుకు చేరుకుంది. వారు మాట్లాడుతూ.. అవిశ్వాసం నెగ్గి 25 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయిం తీసుకోలేదన్నారు. దీంతో ఆర్మూర్ అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. చైర్మన్ ఎన్నిక అయ్యే వరకు వైస్ చైర్మన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్ ఇంతియాజ్, అతిక్, రేహ్మాన్ పాల్గొన్నారు.

ఎంపీపీ భూమయ్యను గద్దె దించుతాం



మాట్లాడుతున్న ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమయ్యను త్వరలోనే గద్దె దింపుతామని మండలంలోని 13 మంది ఎంపీటీసీలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నడిపల్లి–2 ఎంపీటీసీ చిన్నోల్ల నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ మాట్లాడారు. అవిశ్వాస పరీక్షలో ఓటమి చవిచూస్తాననే భయంతోనే ఎంపీపీ దొడ్డిదారిలో ముందస్తుగా హైకోర్టు నుంచి స్టేఆర్డర్ తీసుకొని వచ్చి సమావేశం జరగకుండా ఆపాడని విమర్శించారు. 17మంది ఎంపీటీసీలకు గానూ 13 మంది ఎంపీటీసీలు పార్టీలకతీతంగా ఎంపీపీని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి ఎంపీపీకి లేదన్నారు. ఎంపీటీసీలు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి ఫైళ్లపై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడంతోనే అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందన్నారు. త్వరలో స్టేఆర్డర్‌ను ఎత్తివేయించి అవిశ్వాసాన్ని గెలిపించుకుంటామన్నారు. ఎంపీటీసీలు సాయిలు, కృష్ణవేణి, నర్సింగ్‌రావు, రాజమణి, సవిత, సౌమ్య, సుప్రియ, బాలగంగాధర్, సుజాత, రాథోడ్ బిక్యా, గోదావరి, మంజుల పాల్గొన్నారు.

సాదాసీదాగా మోపాల్ మండల సమావేశం



సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఎంపీపీ లతా కన్నీరాం అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు నివేదికను చదివి విన్పించారు. ఈసందర్భంగా పలు అంశాలపై సభ్యులు, సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. రేషన్‌కార్డుల్లో పేర్ల నమోదు, ఈ–కేవైసీ గడువు పెంపుపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదని డీటీ మునీరుద్దీన్ తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల సర్పంచులకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. సర్పంచులు తమ పదవీకాలంలో అనుభవాలను సభలో పంచుకున్నారు. జెడ్పీటీసీ బానోత్ కమల నరేష్, ఎంపీడీవో లింగం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఇందూరి సిద్ధార్థ, ముత్యంరెడ్డి, క్యాతం రవి, సాయిరెడ్డి, మమతా సాయిరెడ్డి, భరత్‌కుమార్, గోకుల్ సింగ్, అధికారులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పద్మశాలి సంఘం తర్ప–3..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మశాలి సంఘం తర్ప–3 నూతన కార్యవర్గాన్ని సోమవారం సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా వనమాల భాస్కర్, కోశాధికారిగా కారంపూరి శంకర్, ఉపాధ్యక్షులుగా కారంపూరి శ్రీనివాస్, కారంపూరి రాజలింగం, సహాయ కార్యదర్శి కారంపూరి సత్యనారాయణ, కారంపూరి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా చిలివేరి భాస్కర్, గంజి అంబదాస్, మాదాసు అజయ్, ఈగ కృష్ణమోహన్, కారంపూరి రాజు, సలహాదారులుగా వనమాల సుధాకర్, భోగ రాంచందర్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులతో ఎన్నికల అధికారి, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మాండ్లు ప్రమాణస్వీకారం చేయించారు. సంఘ ప్రతినిధులు సత్యపాల్, మురళి, బింగి మోహన్, దేవిదాసు, కస్తూరి గంగరాజు, రవిరాజు ఉన్నారు.

పద్మశాలి శాఖ సంధ్య సంఘం..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లి పద్మశాలి శాఖ సంధ్య సంఘం తర్పనెం.16 నూతన కార్యవర్గాన్ని సభ్యులు సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవధూత రాములు, ప్రధాన కార్యదర్శిగా సబ్బని రవికుమార్, కోశాధికారిగా బిల్ల లింబాద్రి, ఉపాధ్యక్షులుగా సూరం రమేష్, పెంటి దుర్గాదాస్, వనం రవీందర్, సహాయ కార్యదర్శిగా గంజి రాజు, బొద్దుల రామకృష్ణ, ప్రణీత్ ఎన్నికయ్యారు.

క్రీడాకారులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

నిజామాబాద్‌నాగారం: గోవాలో ఇటీవల నిర్వహించిన జాతీయ యూత్ చాంపియన్‌షిప్‌లో మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల క్రీడాకారులు సత్తాచాటారు. ఈ సందర్భంగా క్రీడాకారులు బంగారు పతకాలు సాధించడంపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును సోమవారం అభినందనలు తెలిపారు. అభిజ్ఞ, ఆకాంక్ష, శృతి, చామంతి పోటీల్లో సత్తా చాటారు. ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ అండ్ ఉమెన్ చాంపియన్ షిప్ టోర్నీకి గౌరీబాయి ఎంపికైంది. రీజినల్ కో–ఆర్డినేటర్ సత్యనాథ్‌రెడ్డి, విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

ప్రజలందరికీ సమన్యాయం అందిస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





శివాలయంలో పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి(జక్రాన్‌పల్లి): కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సమన్యాయం అందిస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ గ్రామంలోని పుట్ట శివాలయంలో సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను విడతల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిగోట్ గ్రామంలో సీసీడ్రైనేజీ, సీసీరోడ్స్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని వీడీసీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని అప్పుడు సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. అలాగే గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఆలయం వద్ద కల్యాణమండపం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. వీడీసీలపై పోలీస్ కేసులు కొట్టేసేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ చేతన విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ నాయకరాజు, ఎంపీటీసీలు జయగిరిధర్ గౌడ్, శేఖర్, వనిత, నాయకులు అర్గుల్ చిన్నారెడ్డి, అనంత్ రెడ్డి, అప్పాల రాజన్న, శ్రీనివాస్ గౌడ్, వినోద్, గంగాధర్, బాలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్‌రూరల్/సిరికొండ: నగరంలోని గంగస్థాన్ ఫేజ్–2లో సమస్యలు తీర్చాలని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. ఈమేరకు వారు ఆయనను సన్మానించి, వినతిపత్రం అందజేశారు. అలాగే సిరికొండ మండలంలోని గడ్కోల్ లోగల పెద్దమ్మ ఆలయానికి నిధులు మంజూరు చేయాలని ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు నర్సింగ్‌రావు, సాయిప్రసాద్, సురేష్, హన్మంత్‌రెడ్డి, ప్రసాద్, రమేష్, శ్రీనివాస్, రవీందర్ నాయక్, సాయన్న, ముదిరాజ్ సంఘ సభ్యులు చిన్నరాములు, గంగాధర్, రమేష్, బాలసాయిలు, రాకేష్, గంగాధర్, జయరాం, నందమయ్య, సాయిలు, రాములు ఉన్నారు.

‘నిధి ఆప్కే నికట్’తో సమస్యలు పరిష్కారం



నిజామాబాద్ సిటీ: నిధి ఆప్కే నికట్ కార్యక్రమంతో పీఎఫ్ చందాదారులు, పింఛన్‌దారుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయని పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదనాచారి, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి శ్రవణ్‌కుమార్, మేనేజర్ మల్యాద్రి తెలిపారు. నగరంలోని వేంకటేశ్వర మోటర్స్‌లో సోమవారం నిధి ఆప్కే నికట్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈపీఎఫ్‌వో సంస్థలో వివిధ ప్రయోజనాలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానం, కేవైసీ అనుసంధానం, చందాదారుల పేర్ల మార్పిడి గురించి అధికారులు వివరించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయలంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ ఆర్మూర్ నియెజక వర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పాల్గొని లింగానికి పంచామృతలతో అభిషేకం చేశారు. భక్తులు స్వామివా రి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పీసీ గంగారెడ్డి, సుమన్, మల్లయ్య, మీనచందు, అయ్యప్పశ్రీన, బొండ్ల ఆనంద్ పాల్గొన్నారు.

రేపు ‘యంగ్ అడ్వకేట్స్ మీట్’



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో ఈనెల 31న న్యాయవాది పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ‘యంగ్ అడ్వకేట్స్ మీట్’ (యువ న్యాయవాది సదస్సు) నిర్వహించనున్నట్లు న్యాయవాది పరిషత్ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం వారు సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పరిషత్ ప్రతినిధులు బండారి కృష్ణా, జగన్ మోహన్‌గౌడ్, ఎర్రం విగ్నేష్, ఆర్‌ఎస్‌ఎల్ గౌడ్, స్వరూప్, జైపాల్, దీపక్, మధుసూదన్ గౌడ్, సురేష్, గోవర్ధన్, శ్రీమాన్, మోబీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
జిర్నినుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	25	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,200	వెండి (కిలో)	75,700
22 క్యారెట్స్	59,200		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్‌–1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20, 4.25,7.30, 10.30
స్క్రీన్‌–2	గుంటూరుకారం - 1.30, 7.30
స్క్రీన్‌–3	హనుమాన్ (తెలుగు) -10.25, కెప్టెన్ మిల్లర్(తెలుగు) - 1.30, 7.40 ఫైటర్ (హిందీ) 3డీ 4.25,7.20, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)


స్క్రీన్‌–1	ఫైటర్ (హిందీ) -3డీ- 8.40, 12.15, 3.50, 7.25, 11.00
స్క్రీన్‌–2	హనుమాన్(హిందీ)-12.00,3.20, 6.40,10.00
స్క్రీన్‌–3	గుంటూరుకారం-3.40, 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్‌–4	అయలాన్(తెలుగు)-12.50,7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10,10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)

సంక్షిప్తం

రేపు ఎమ్మెల్సీగా మహేష్‌కుమార్‌గౌడ్ ప్రమాణస్వీకారం

ఖలీల్‌వాడి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ రేపు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శాసనమండలిలో బుధవారం మధ్యాహ్నం మహేష్ కుమార్‌గౌడ్‌తో శాసనమండలి చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయిస్తారన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



సిరికొండ: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం గోసంగి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్, ప్రధాన కార్యదర్శి సాయన్న, ఉపాధ్యక్షులు మోహన్, బాలయ్య, కోశాధికారి ధర్మపురి, బాలు, శంకర్, రామస్వామి, సత్తన్న, నరేష్, కనకయ్య, వెంకటేష్, గంగాధర్, నాగరాజు, మల్లేష్, శ్రీను, ప్రభాకర్, శేషికుమార్ పాల్గొన్నారు.

ఎస్‌జీపీఏటీ డైరీ..



సుభాష్‌నగర్: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్‌జీపీఏటీ) నూతన సంవత్సరం డైరీని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సుకూన్, ప్రధానకార్యదర్శి ఎల్ శ్రీధర్, కార్యదర్శులు నర్సింహారావు, మల్లేశం, అశోక్ జాష్, మురళీ, రవీంద్రరెడ్డి, సుభాష్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆరోగ్య సంస్థ సీఈవో



నిజామాబాద్ సిటీ: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌ను సూర్య ఆరోగ్య సంస్థ సీఈవో డాక్టర్ సూర్యతేజ చేకూరిమర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం దత్తత చేసుకున్న ఐదు గ్రామాలతోపాటు రాబోవు రోజుల్లో మరిన్ని గ్రామాలకు సంస్థ సేవలను విస్తరించనున్నట్లు కలెక్టర్‌కు ఆయన వివరించారు. అనంతరం ఆయన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డీఎంహెచ్‌వో సుదర్శన్‌ను కలిశారు. సీవోవో రాజేంద్రకుమార్, విక్రమ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వినోద్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.